MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 16 -10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# జలుబు.. గొంతునొప్పి..



- ఒళ్లునొప్పులు కూడా..
- ప్రజలను వణికిస్తున్న వైరల్ జ్వరాలు
- ఆసుపత్రుల్లో క్యూ కడుతున్న రోగులు
- హైరిస్క్ ఏరియాల్లో ర్యాపిడ్ సర్వేలు
- మలేరియా 54, డెంగ్యూ 86 కేసులు నమోదు

వైరల్ జ్వరాలతో ప్రజలు వణికిపోతున్నారు. జ్వరం వచ్చిందంటే చాలు దగ్గు, జలుబు, గొంతునొప్పి, ఒళ్లునొప్పులతో చతికిలబడుతున్నారు. వైరల్ జ్వరాలతోపాటు మలేరియా, టైఫాయిడ్ రోగులను పట్టిపీడిస్తున్నాయి. దీంతో ప్రతి ఆసుపత్రిలోనూ రోగులు క్యూ కడుతున్నారు. ఈసారి భారీ వర్షాలు కురవడం, పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య సమస్య లోపించడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో జనాలు జ్వరాల బారినపడుతున్నారు. వైద్యశాఖ అధికారులు గ్రామాల్లో ర్యాపిడ్ సర్వే చేస్తున్నారు. గొత్తికోయల గ్రామాలే టార్గెట్‌గా ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే చేపడుతున్నారు. గతేడాది 70 మలేరియా, 100 డెంగ్యూ కేసులు నమోదైతే.. ఈ ఏడాది 54 మలేరియా, 84 డెంగ్యూ కేసులు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. మిగతా 9లో

# మిషన్ భగీరథ నీరువృధా...!

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు.
- అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం..

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులను ఖర్చు చేస్తుంటే అధికారులు మాత్రం మిషన్ భగీరథ నీరు పైన నిర్లక్ష్యంగా వివరించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా త్రాగునీటిని అందించాలని ఉద్దేశంతో మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామం మీదుగా చుట్టుప్రక్కల గ్రామాలకు పైప్ లైన్ వేశారు. ప్రతి రెండు నెలలకోసారి పైప్లైన్లు లీకేజ్ అవడంతో మిషన్ భగీరథ నీరు వృధాగా పోతుంది. తూతూ మంత్రంగా మరమ్మత్తులను చేపట్టి చేతులెత్తేస్తున్నారని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నీటిని అరికట్ట లేకపోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిత్యం పైప్లైన్ లీకేజ్ అవడంతో బురదమయంగా మారుతుంది అన్నారు. మాటిమాటికి వృధాగా నీరు పోవడం వల్ల గ్రామ అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందన్నారు. నాయకులు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్ర మత్తును వీడి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు కాకుండా శాశ్వతంగా మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# పోషణ మాసోత్సవ అవగాహనా కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్:కొందుర్గు:** మాత, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతూ ప్రతియేటా పోషకాహారం పై అవగాహనా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా కొందరు మండలం సెక్టార్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ ఆధ్వర్యంలో ముట్పూర్ రైతువేదికలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు 0 నుండి 6 సంవత్సరాల పిల్లలు బాల బాలికలకు పౌష్టికాహారము అవగాహన కలిగించడం జరిగింది గర్భిణీలు అంగన్వాడి ఆహ్వాన కార్యక్రమం శ్రీమంతాలు అన్న ప్రసరణ అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానికంగా దొరికే వస్తువులతో వివిధ పదార్థాలను తయారుచేసి ప్రదర్శించడం అవగాహనా




కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జోష్నా ముట్ పూర్ జిల్లా పరిషత్ స్కూల్ ఉపాధ్యాయులు, పలు గ్రామాల అంగన్వాడీ టీచర్స్ ఆయలు తల్లులు గర్భిణీ బాలింతలు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ కు ఘన సన్మానం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం ను వై ఆర్ ఎం కళాశాల కరస్పాండెంట్ రాజేందర్, ప్రిన్సిపాల్ సదానందం గౌడు గురువారం కల్వకుర్తి పట్టణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం మాట్లాడుతూ.. ఉన్నత విద్యా రంగంలో సమూలంగా మార్పుకోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోందని అన్నారు. విద్యార్థులు చదువు, సామాజిక విలువలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని సూచించారు. సినిమాలు, సీరియల్స్, మాదక ద్రవ్యాల ప్రభావంతో విద్యార్థుల ప్రవర్తనలో విపరీత దోరణులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాలు ఆధ్యాపకులు, విద్యార్థులతో మంచి మార్పు కోసం సెమినార్స్ నిర్వహించాలన్నారు. హాజిపాషా, రామకృష్ణ, నగేష్, ఇంజమూరి భాస్కర్ తదితరులు ఉన్నారు.

# లాటరీ పద్ధతిలో బాణాసంచా దుకాణాలు కేటాయింపు....



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఖమ్మం దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా దుకాణాల ఏర్పాటుకు సంబంధించి వ్యాపారులు నియమ నిబంధనలు పాటించాలని అదనపు డీసీపీ ప్రసాద్ రావు సూచించారు.. బుధవారం ఖమ్మం కమిషనరేట్ లో లాటరీ పద్ధతిలో దుకాణాల కేటాయింపులు జరిగాయి.. నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో 86, పెవిలియన్ మైదానంలో 42 దుకాణాలను ఏర్పాటు చేయడానికి జిల్లా అధికారులు అనుమతిచ్చారు.. ఈ నిబంధనలను ఎవరూ అతిక్రమించవద్దని ఆయన హెచ్చరించారు..



## మహేశ్వరంలో సీఎం అర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్

**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం మండల కేంద్రం పరిధిలోని మహేశ్వరం గ్రామానికి చెందిన వారికి మంజూరైన సిఎం ఆర్ఎఫ్ చెక్కులను మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ చేతుల మీదుగా సీఎం అర్ ఎఫ్ చెక్కుల లబ్ధిదారులు గాజుల చంద్రయ్య, గోల్కొండ కళమ్మ, గదగూటి శివశంకర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణగంటి ఆనందం, కర్రోళ్ల రాజేష్, మునగపాటి నవీన్, దుడ్డు కృష్ణ యాదవ్, సయ్యద్ ఆదిల్ అలీ,కాడమోని ప్రభాకర్, కాకి కుమార్, పెయ్యాల భూషణ్, కటికల పరమేష్, జోరల రమేష్, కటికల శ్రీను, జెల్ల రాఘవేందర్, కర్రోళ్ల కార్తిక్,మిద్దింటి యాదగిరి, బహద్దూర్ గూడ మహేందర్, కటికల శంకర్,గణేష్,స్వామి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన నోముల మురళి యాదవ్ గతవారం క్రితం అనారోగ్య కారణాలవల్ల మరణించడంతో వారి కుటుంబానికి జి ఎల్ ఆర్ ఎస్టేట్స్ అధినేత,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి క్వింటాల్ బియ్యంవారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్, యాదవ్ ఖమ్మంపాటి రమేష్ గౌడ్ నోముల రాజమల్లు,యాదవ్ నోముల వెంకులు యాదవ్,నోముల శ్రీశైలం యాదవ్ నోముల మహేష్ యాదవ్,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులకు మట్టి అనుమతులు ఇవ్వండి..

**- తహసిల్దార్ కు సంతాపూర్ గ్రామస్తులు వినతి..**

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** భారీ వర్షాల కారణంగా మట్టి రోడ్డు గుంతల మాయంగా మారిందని రైతులు ప్రజలు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని తాత్కాలికంగా మట్టిని పోయడానికి అనుమతులు ఇవ్వాలని మండల పరిధిలోని సంతాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత సాజిత్ తో పాటు గ్రామస్తులు తహసిల్దార్ రాజేందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. సంతాపూర్,చౌలపల్లి గ్రామానికి వెళ్లే మట్టిరోడు గుండా ప్రయాణించడానికి ఇబ్బందిగా మారడంతో సాజిద్ తన సొంత నిధులు 80 వేల రూపాయలతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టడానికి ముందుకు వచ్చారు. మట్టి పోయటానికి కొత్తచెరువు నుండి మట్టి తీసుకునేందుకు అనుమతి మంజూరు చేయాలని తహసిల్దారును కోరారు. గ్రామ అభివృద్ధి కోసం యువత ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేయడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్, మధరం బలరాజ్, లక్ష్మీనారాయణ, లింగం, నవీన్, అశోక్, అర్జున్, అంజయ్య, పర్వతాలు, దర్శన్, జావీద్, చెన్నకేశవులు, సురేష్, శ్రీనివాస్, మల్లేష్, అనిల్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.





## పేద ప్రజల కుటుంబాలకు అండగా నిలిచిన నేత చలమల్ల కృష్ణారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 15(క్రైమ్ మిర్రర్) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం చిమీర్యాల గ్రామం నిరుపేద కుటుంభానికి చెందిన బోడిగే రవి ఇటీవల అకాల మరణం చెందిన వార్త తెలుసుకొని... వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి పార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయంగా 20,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి... ముగ్గురు పిల్లల విష్ణు,అమ్ములు,శాస్విత భవిష్యత్తుకు భరోసాగా 1,00000/- లక్ష రూపాయలు అందజేస్తానని అన్నారు. చదువులకు సహకరిస్తానని అన్నారు. అదేవిధంగా సర్వేల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన చలమల్ల కృష్ణారెడ్డి మండలోజు కిరణ్ అకాల మరణం. విచారణ వ్యక్తం చేస్తూ తనకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని తెలుసుకొని ఆ కుటుంబానికి 25000 రూపాయలు ఇవ్వడంతో పాటు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల మాజీ అధ్యక్షుడు సురిగి నర్సింహ్మ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు రాసమల్ల యాదయ్య, మండల నాయకులు బిట్టు సత్యనారాయణ,అన్నం మల్లేష్, శ్రీరామోజ్ హరి కుమార్, చిలువేరు నరసింహ, బైకని నరేందర్ యాదవ్, చెక్క నరసింహ,పగిల్ల కృష్ణ, బోయ నర్సింహ, దోతి లింగస్వామి, అబ్బగోని వంశీ,ఏపూరి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలిక దినోత్సవంసందర్భంగా అవగాహన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవంసందర్భంగా బుధవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం,డిస్ట్రిక్ట్ హబ్,చైల్డ్ హెల్ప్ లైన్,జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ మరియు స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల విద్య,ఆరోగ్యం,భద్రత మరియు బాల్య వివాహాలపై,మహిళా సాధికారతపై వివరంగా విద్యార్థులనుఉద్దేశించిమాట్లాడుతూ బాలికల సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని,బాల్య వివాహాల నిర్మూలన,బాలికలపై హింస నివారణ మరియు బాలికల విద్యనుప్రోత్సహించడం వంటి అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు కొనసాగుస్తామని ప్రతి బాలికకు సమాన అవకాశాలు,సురక్షిత వాతావరణం కల్పించడానికి సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఎం దశరథ, ఉమెన్ ఎం పవర్ హబ్ భార్గవి,స్కోప్ ఎన్జీవో కోఆర్డినేటర్ వి సోమ నరసయ్య,టీజీఎమ్ఎస్ ప్రిన్సిపాల్ రాయిస్ ఉన్నిసా,స్కోప్ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ బి నరసింహ రాజు,సిహెచ్ వెంకటేష్, ఉపాధ్యాయులబృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐక్య ఉద్యమం నిర్మిద్దాం

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్**





**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** బీసీలకు లో 42% రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ఖమ్మం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అధ్యక్షతన వివిధ కుల సంఘాల సమావేశం జరిగింది ఈ సమావేశాని ఉద్దేశించి నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కులాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న సమయంలో అన్ని కుల సంఘాలు ఒక వేదికగా అవ్వవలసిన అవసరం ఏర్పడిందని ఈ రాష్ట్రంలో 5% శాతం లేని వాళ్ళు 80% పదవులను అనుభవిస్తున్నారని 56% ఉన్న బీసీలకు మాత్రం 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానంటే అడ్డుకుంటున్నారని భవిష్యత్ తరాల బీసీ బిడ్డల కోసం రాజ్యాంగబద్ధమైన మన హక్కులు సాధించుకోవడం కోసం అన్ని బీసీ కుల సంఘాలు ఒక్కటే ఐక్య ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం ఈనెల 18వ తారీకు నాడు రాష్ట్రవ్యాప్తంగా జరిగే బంద్ లో ఖమ్మం పట్టణంతోపాటుగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బంద్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు అనంతరం 14 మంది కన్వీనర్ లను నియమించారు కన్వీనర్లు గా నారాయణవరపు శ్రీనివాస్ మోదేపల్లి కృష్ణమాచారి బత్తినిమధు గౌడ్ పిండిప్రోలు రామమూర్తి పెళ్లూరు విజయకుమార్ బొల్లి నాగరాజు మోతుకూరి వెంకటాచారి బసటి హనుమంతరావు %ఎట్ల% రమేష్ మల్బూర్ వంగల కొండలు నల్లమస సుగుణ పుల్లయ్య అనుమల సోమయ్య ప్రగటించారు వివిధ సంఘాల నాయకులు లింగనబోయిన పుల్లారావు, మసనం శివ, గాదె వెంకటరామయ్య వీరన్న రామ్మూర్తి గౌడ్ సుంకర శ్రీనివాస్ నాగరామాచారి,శివ తో పొట్టుగా పెద్ద ఎత్తున వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి**




**భువనగిరి, అక్టోబర్ 15(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి డిమాండ్ చేశారు. బుధవారం ఐద్వా భువనగిరి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవన్ భువనగిరిలో జరగగా ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు 2500 చెల్లిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్నా హామీని కూడా మరిచారని విమర్శించారు. అన్ని రకాల పెన్షన్స్ కూడా పెంచి ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. గ్యాస్ సబ్సిడీ కూడా అందించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల పైన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చి భారత రాజ్యాంగంలో ఉన్న మహిళల హక్కులను కాలరాయాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని నాగమణి పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా గ్రామస్థాయిలో మహిళల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం రానున్న కాలంలో గ్రామ కమిటీల నిర్మాణం ద్వారా ఉద్యమాలు, పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షురాలు రాసాల నిర్మల అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశంలో మండల నాయకురాలు కొండ హైమావతి, అన్నంపట్ల బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** బీసీల 42% రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలని బీసీ రిజర్వేషన్లపై బీజేపీ కేంద్ర ప్రభుత్వ మొండివైఖరి విడనాడాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై అంబేద్కర్ విగ్రహానికి ఆవేదనతో కూడిన వినతిపత్రం అందజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అలాగే వలిగొండ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బీసీల 42 శాతం రిజర్వేషన్ పట్ల హైకోర్టు స్టేను రద్దు చేయాలని వలిగొండ మండల సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట వలిగొండమండల కార్యదర్శులు ఊట్కూరు నరసింహ సలిగంజి వీరస్వామిఎర్ర రమేష్ గౌడ్ మహేష్ అంజయ్య సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక తనిఖీ సమాప్తం.. ప్రజావేదికకు సర్వం సిద్ధం..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):**-మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకాలపై, జరుగుతున్న సామాజిక తనిఖీ బుధవారంతో అన్ని గ్రామ పంచాయితీలలో పూర్తయింది. తనిఖీ బృందాలు రికార్డ్ పరంగా, క్షేత్ర స్థాయి పనులను పరిశీలించి, డోర్ టూ డోర్ విజిట్ లో ప్రజల అభిప్రాయాలను సేకరించి, నివేదికను తయారు చేసి, ఆయా గ్రామపంచాయితీలలో, ప్రజల ముందు గుర్తించిన అంశాలను బహిర్గతం చేశారు. గుర్తించిన అంశాలపై హక్కుదారుల అభిప్రాయాలు, అధికారుల వివరణలు, సిబ్బంది బాధ్యతలను పొందుపరిచి, అట్టి నివేదికను ప్రజావేదికలో పొందుపరచనున్నారు. 16న జరిగే ప్రజావేదికలో వచ్చిన ఇష్యూలను ప్రిసైడింగ్ అధికారి ముందు చర్చించి, తదుపరి చర్యలు తీసుకోనున్నారు. మూడు విడుతలలో మండలంలోని అన్ని గ్రామాల నందు, గ్రామ సభలు నిర్వహించారు. గురువారం ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో ప్రజా వేదికను నిర్వహించనున్నారు. ఎస్టిఎం వేణు ఆధ్వర్యంలో, ఎస్ఆర్పి చిన్నకేశవులు, రంజిత్ కుమార్ ల పర్యవేక్షణలో 14వ విడత సామాజిక తనిఖీ పూర్తి చేశారు.

# మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంవనిపాకల గ్రామ అంగన్ వాడి పరిధిలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ కిషోర్ బాలికలకు మరియు మహిళా సంఘాల అవగాహన కలిగించడం జరిగింది ఈ సందర్భంగా ఆంగన్ వాడి టీచర్ మేడి జానకమ్మ మాట్లాడుతూ మహిళలలు మరియు కిశోర్ బాలికలలు ఎక్కువగా రక్తహీనత బారిన పడతారు కాబట్టి వీరికి ఎక్కువ మొత్తంలో పోషక విలువలు అవసరమవుతాయి కాబట్టి వారు తినే ఆహారంలో సమతుల ఆహారం అన్ని పోషక విలువలు కలిగిన ఆహారం తినాలి ఎక్కువగా మందులు లేకుండా మన ఇంట్లో పండించిన కాయగూరలు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి ఆకుకూరలలో ముఖ్యంగా మనకు విరివిగా దొరికేటువంటి మునగాకు కరివేపాకు ఎక్కువగా వాడాలి ఆకుకూరలను వారానికి మూడుసార్లు తప్పకుండా వాడాలి మునగాకులో అనేక పోషక విలువలు కలిగి ఉంటాయి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గల ఆహార పదార్థాలను తీసుకోవాలి ఎప్పుడూ వేడిగా ఉండే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి చల్లారిన తర్వాత బ్యాక్టీరియా ఫామ్ అవుతుంది కాబట్టి అప్పటికప్పుడు వేడివేడిగా తినాలి అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం ఆరోగ్య లక్ష్మి భోజనం అందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఏఎన్ఎం గారు మాట్లాడుతూ పొగాకు వాడడం వలన క్యాన్సర్ కి గురవుతారు కాబట్టి చుట్ట బీడీ వంటివి వాడకూడదని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సీనయ్య చారి మరియు సైదులు గారు మహిళా సమాఖ్య సిసి రేణుక గారు మరియు వివో లు గుడిసె పద్మ గుడిసె సువర్ణ ఆశాలు నీరజ లక్ష్మి మహిళలు మరియు కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగింది

# అంతర్గాం గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.,సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ స్థాయి పోషణ మాసం కార్యక్రమం....!







**క్రైమ్ మిర్రర్/జగిత్యాల జిల్లా బ్యూరో:** జగిత్యాల ప్రాజెక్ట్ పరిధిలోని, జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం గ్రామంలో ఎమ్మెల్యే డా.,సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ స్థాయి పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డా.,సంజయ్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ప్రతిరోజు ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు, సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి అని, వీటిని తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటారు అని, మరియు పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని గ్రామ ప్రజలకు, గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు జగిత్యాల జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి డా.,నరేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో నెల రోజుల పాటు పోషణ మాసం కార్యక్రమం ప్రతి అంగన్వాడి సెంటర్ లో నిర్వహించడం జరుగుతుంది అని, ప్రతిరోజు తీసుకునే ఆహారంలో ఉప్పు, నూనె, చక్కెర తక్కువగా తీసుకోవాలి అని దీని ద్వారా మనం ఆరోగ్యకరంగా ఉంటామని తల్లులకు, గ్రామప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమతం కార్యక్రమం మరియు 6నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు అంగన్వాడి నూతన భవన నిర్మాణం కొరకు భూమి పూజ చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల శాసన సభ్యులు డా.,సంజయ్ కుమార్, మండల రెవెన్యూ అధికారి వరనందన్, మండల మండల పరిషత్ అధికారి రమాదేవి, జగిత్యాల జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి డా.,నరేష్, జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత, మండల ఏం.పి.ఓ రవిబాబు, మండల విద్యాశాఖ అధికారి గంగాధర్, ఎ.పి.యం రాజయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ రాజమల్లయ్య, జిల్లా వెటర్నరీ ఆఫీసర్ ప్రకాష్, హెడ్ మాస్టర్ లు మహిపాల్, శ్రీలత, సూపర్వైజర్ లు రాజశ్రీ, లావణ్య, కవిత, పద్మావతి, షైనీ, నిర్మల, భాగ్యలక్ష్మి, రాధ, సువర్ణ, శ్రీలక్ష్మి, స్వరూపరాణి, పోషణ అభియాన్ కోర్డినేటర్ లక్ష్మణ్, ఐ.కె.పి రిసోర్స్ పర్సన్ లు పావని, విజయ, ఎ.ఎన్.ఎం.లు, అంగన్వాడి టీచర్ లు, ఆయాలు, ఆశలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## బివిఆర్ఐటి లో పద్మభూషణ్ డా. బి.వి.రాజు 105వ జయంతి వేడుకలు

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 15:** బి.వి.రాజు సాంకేతిక విద్యా సంస్థ బివిఆర్ఐటి లో శ్రీ విష్ణు విద్యా సంస్థల వ్యవస్థాపకులు, పద్మభూషణ్ డా. భూపతిరాజు బి.వి.రాజు 105వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ శ్రీ రవీంద్ర రాజగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డా. బి.వి.రాజు నాటిన విద్యా సంస్థలు ఒక చిన్న మొక్కగా ప్రారంభమై, నేడు మహా వృక్షంగా ఎదిగాయని ఆయన కొనియాడారు. డా. బి.వి.రాజు సమాజానికి చేసిన విశిష్ట సేవలను, ముఖ్యంగా సిమెంట్ ఫ్యాక్టరీల స్థాపన, విద్యా సంస్థల ద్వారా సమాజానికి అందించిన గొప్పతనాన్ని వివరించారు. ప్రస్తుతం శ్రీ విష్ణు విద్యా సంస్థలలో ప్రతి సంవత్సరం 20 వేల మంది విద్యార్థులు, 4 వేల మంది అధ్యాపకులు, మరియు 3000 మంది బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. డా. బి.వి.రాజు జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు పండ్లు పంపిణీ. శివానంద ఆశ్రమం నందు పండ్లు పంపిణీ. వృద్ధాశ్రమం నందు పండ్లు పంపిణీ. బోధనేతర సిబ్బందికి వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ప్రిన్సిపాల్ డా. ఓ. లక్ష్మీప్రసాద్, డైరెక్టర్ డా. సి. సంజయ్ దూబే, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది. ఈ వేడుకలు డా. బి.వి.రాజు ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఘనంగా ముగిశాయి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాగంటి సునీత గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (క్రైమ్ మిర్రర్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గెలుపుకోసం కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్వర్గీయ మాగంటి గోపీనాథ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, పేదలకు బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచారని తెలిపారు. ఉప ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను మోసగించారని, కాంగ్రెస్ ఓటమితోనే వారికి కనువిప్పు కలుగుతుందని చెప్పారు. ఉప ఎన్నికల్లో ప్రచారం ముమ్మరంగా చేయాలని సూచించారు.



# ఎన్ పి ఆర్ డి జాతీయ సదస్సును జయప్రదం చేయండి

**వికలాంగులకు విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించాలి**

**ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్**



**నారాయణపురం, అక్టోబర్ 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ఎన్ పి ఆర్ డి గ్రామ కమిటీ సమావేశం సందర్భంగా ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ ఈనెల 25 26 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ సదస్సు ను మన జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు విద్య వైద్య ఉపాధి అవకాశాలు కల్పించాలి వికలాంగులకు ఈ జిల్లాలో చదువుకుందామంటె (21) రకాల వైకల్యం ఉన్న మండల కేంద్రాల్లో చదువుకుందామంటే స్కూల్ లేకపోవడం వల్ల వికలాంగులు ఇబ్బంది పడుతున్నారు.అందుకోసం ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో గవర్నమెంట్ ఆధ్వర్యంలో అన్ని రకాల వైకల్యం వాళ్లకు చదువుకోవడానికి స్కూల్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా వికలాంగుల కుటుంబాల పిల్లలకు చదువుకు సంబంధించిన అన్ని రకాల బాధ్యత ప్రభుత్వమే భరించాలని డిమాండ్. వికలాంగుల వైద్యం రాష్ట్రంలో ఉన్న అన్ని పెద్ద ప్రైవేటు హాస్పిటల్లో వికలాంగులకు ఉచితంగానే గవర్నమెంట్ ద్వారా ఏర్పాటు చేయాలని అన్ని రకాల వైద్యం కల్పించాలని ఎందుకంటే వికలాంగులు చాలామంది అనారోగ్యం కారణం వల్ల కిడ్నీల బారిన పడి.గుండె జబ్బు లతో హాస్పటల్లో చూపెట్టుకోలేక వికలాంగులు చాలామంది చనిపోవడం జరుగుతుంది.కావున ఈ బాధ్యత గవర్నమెంట్ బాధ్యత తీసుకోవాలని అన్ని రకాల హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందించాలని బాధ్యత ప్రభుత్వమే భరించాలని డిమాండ్ వికలాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వికలాంగులకు చిన్నచిన్న వ్యాపారం చేసుకోవడానికి అదేవిధంగా బస్టాండ్లో షాపింగ్ కాంప్లెక్స్ లాంటి జిల్లావ్యాప్తంగా ఉపాధి కల్పించాలని ప్రతి వికలాంగునికి ఉపాధి కోసం బ్యాంకు ద్వారా ఇలాంటి చర్యలు లేకుండా 100% సబ్సిడీతో పది లక్షల రూపాయలు రుణం ఇవ్వాలని డిమాండ్. ఈ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన 6000 రూపాయలు పెన్షన్ తోపాటు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టులు అమలు చేయాలని వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి వికలాంగుల కుటుంబాలకు 300 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వాలని వికలాంగులకు అంథోదయ రేషన్ కార్డు 35 కిలో బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మండల అధ్యక్షులు పిట్టల శ్యాంసుందర్,గ్రామ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు చెరుపెల్లి వెంకటేశం, కుక్కల వెంకటయ్య ప్రధాన కార్యదర్శి జోకు వెంకటేశం, సహాయక కార్యదర్శులు చెన్నోజు బ్రహ్మచారి, కుకుడాల భానుమతి కోశాధికారి కానుగుల్లా వెంకటేశం, సభ్యులు జోకు జంగయ్య,మట్టిపెలి కవిత,కాట్రు సుబ్బారావు, చుక్క మారయ్య,జోకు శంకరయ్య, కొంగరి సత్తయ్య, ఎన్ పి ఆర్ డి గ్రామ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఎన్ పి ఆర్ డి జాతీయ సదస్సు జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేయడం జరిగింది.

## తెలంగాణ కుమ్మర సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కంభంపాటి సతీష్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా కంభంపాటి సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ ఏడుకొండల వెంకటేశం ఆధ్వర్యంలో మంగళవారం నాటికి పాత జిల్లా కమిటీ ని 6 నియోజకవర్గాలు 33 మండలాల కుమ్మర్ల సమక్షంలో రద్దు చేసుకొని నూతన కన్వీనర్ రాధారపు బిక్షపతి, కో కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా కంభంపాటి సతీష్, నిదానంపల్లి వెంకటస్వామి, చిట్టిమల్ల దశరథ, కంచర్ల రాము ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎన్నికల ఇంచార్జ్ ఏడుకొండల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతి రావు ఆధ్వర్యంలో కుమ్మరి కుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుతుందని అన్నారు. రాష్ట్ర కుమ్మరులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగుతూ రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. సంగం అభివృద్ధి కోసం యువత ముందుకు వచ్చి సహకరించాలని అన్నారు. కంభంపాటి సతీష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించినటువంటి రాష్ట్ర నాయకులకు ఆమంచి రాజలింగం, ఏడుకొండల వెంకటేశ్వర్లు, రాధారపు బిక్షపతి, గంగాధర వెంకటేశ్వర్లు, నిమ్మనగోటి లింగయ్య కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో కుమ్మరి కుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి సంఘ అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు. తెలంగాణ కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ నల్గొండ జిల్లా నూతన కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన కంభంపాటి సతీష్ ను చిట్యాల శ్రీ భవాని శాలివాహన సహకార సంఘం అధ్యక్షుడు ఆరూరి సత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా సాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడూరి చంద్రం, రాధారపు గిరి, ఖమ్మంపటి మల్లేష్, బొడ్డుపల్లి లింగయ్య, రాధారపు సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిల విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ

### పెన్షనర్ల ప్రదర్శన-ధర్నా




**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) అక్టోబర్ 15:** 30 సంవత్సరములు పైగా ప్రభుత్వ సర్వీసులో సేవలు అందించి రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ న్యాయబద్ధంగా రావలసిన ప్రయోజనాలను బకాయిలను విడుదల చేయకుండా వారిని తీవ్ర మానసిక ఆందోళనకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలు నిరసిస్తూ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా శిబిరాన్ని ప్రారంభిస్తూ జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య మాట్లాడుతూ గత 18 నెలలుగా రిటైర్ అయిన ఉద్యోగుల జిపిఎఫ్ గ్రాచుటీ కమ్యూటేషన్ సరెండర్ లీవ్ తదితర ఆర్థిక బకాయిలను విడుదల చేయకపోవడంతో జిల్లాలో కొంతమంది రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన చెంది మరణించారు. వారి మరణానికి బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. 2024 మార్చి తదుపరి ఉద్యోగ విరమణ చేసిన వారికి పెన్షనరీ ప్రయోజనాలు రాకపోవటంతో ఆవేదన చెంది జీవితాన్ని చాలిస్తున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి బకాయిల చెల్లింపు కోసం ఏడు వందల కోట్లు విడుదల చేస్తామని ప్రకటించి మాట నిలుపుకోలేదని దానితో అనేక చెల్లింపులు నిలిచిపోవడంతో వేలాదిమంది రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థిక మానసిక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ఖమ్మం నగరానికి మార్చాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన చర్యలు తీసుకోకపోవడంతో ఖమ్మం నగరం నుండి పెన్షనర్లు సబ్ ట్రెజరీ కార్యాలయానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోని వెల్నెస్ సెంటర్లో మందులన్నీ లభించడం లేదని అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం లేదని దానితో అనేకమంది ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసి వస్తుందని జిల్లా కలెక్టర్ గారు మంత్రివర్యులు జోక్యం చేసుకొని వెల్నెస్ సెంటర్ను ఆధునికరించాలని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం గౌరవంగా జీవించే హక్కును పెన్షనర్లకు కల్పించాలని అదేవిధంగా సీనియర్ సిటిజన్స్ గౌరవంగా జీవించే హక్కును కాలరాయొద్దని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు మానవ హక్కుల కమిషన్ 2007 ప్రకారం వృద్ధుల హక్కులను పరిరక్షించాలని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను కాపాడాలని తెలిపారు. పంచాయతీ రాజ్ మాజీ సంఘ నాయకులు వెంకటపతి రాజు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను ప్రభుత్వం ఉల్లంఘించవద్దని వారికి ధర్మబద్ధంగా రావలసిన ప్రయోజనాలను వెంటనే కల్పించాలని తెలిపారు. సీనియర్ నాయకులు ఎన్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇవ్వవలసిన ఐదు డి ఏ లను మరియు పిఆర్సి ప్రయోజనాలను కల్పించాలని. గత ప్రభుత్వం పై ఉద్యోగ పెన్షనర్లకు ఉన్నవ్యతిరేకతతోనే నేడున్న ప్రభుత్వాన్ని బలపరిచామని ఈ విషయం గుర్తుంచుకొని ఉద్యోగస్తులను పెన్షనర్లను ఇబ్బందులకు గురి చేయవద్దని తెలిపారు. ధర్నా శిబిరంనుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం పెన్షనర్లు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఎస్ టి ఓ కార్యాలయాన్ని ఖమ్మం నగరానికి మార్చాలని. వెల్నెస్ సెంటర్ను ఆధునికరించాలని. జిల్లా మెడికల్ బోర్డులో గల సమస్యలు పరిష్కరించాలని. రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని. 5 పెండింగ్ డీఏలను విడుదల చేయాలని. పిఆర్సి ప్రయోజనాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శనగా జిల్లా కలెక్టర్ వరకు వెళ్లి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సత్తుపల్లి కల్లూరు వైరా పెనుబల్లి ఏనుకూరు తల్లాడ వైరా మధిర కూసుమంచి నేలకొండపల్లి తదితర మండలాల నుండి వందలాది మంది పెన్షనర్లు ఈ ప్రదర్శన ధర్నాలో పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ దుర్గా దేవి సమస్యలను పాట రూపంలో వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య. కార్యదర్శి ఎం సుబ్బయ్య జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు. ఉపాధ్యక్షులు టి జనార్ధన్. ఆర్థిక కార్యదర్శి డీకే శర్మ. ఆర్గనైజింగ్ కార్యదర్శి పి సాంబశివరావు వై కాజా మొయినుద్దీన్ పి రాజారావు కూతురు కృష్ణమూర్తి చెల్లి బాబురావు . రాయల వెంకటనారాయణ. బసవరావ్. యు వెంకటేశ్వర్లు. ఆదినారాయణ హనుమంతరావు రమేష్ రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలి

### బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 15:** జాతీయ బీసీ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు, ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శనలను జయప్రదం చేయాలని, స్వచ్ఛందంగా బంద్ పాటించాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులు బట్టు మారుతి రాజు పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు కేంద్ర ప్రభుత్వం పై తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల కక్షపూరిత వైఖరి అవలంబిస్తోందని వారు పేర్కొన్నారు. తెలంగాణ శాసనసభ ఆరు నెలల క్రితమే స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే, ఇంతకాలమైనా బిల్లును ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టి, బీసీలను దగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని బీసీ జాతి గ్రహించాలని శ్రీశైలం కోరారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత హైకోర్టు జోక్యం చేసుకొని బీసీ రిజర్వేషన్లపై స్టే ఇవ్వడాన్ని బీసీ శ్రేణులు తీవ్రంగా నిరసిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, బీసీ శ్రేణులు ఆందోళన కార్యక్రమాలలో పాల్గొనాలని శ్రీశైలం యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లు చేశారు. బీసీల పట్ల వ్యతిరేక వైఖరితో కోర్టులో జాప్యం చేసిన వారు తమ వాదనలను వెనక్కి తీసుకోవాలన్నారు. బీసీలకు సహకరించాలన్నారు. ఈ నిరసన ప్రదర్శనల ద్వారా బీసీల హక్కులను కాపాడాలని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తోంది.



# సామాజిక న్యాయం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.**

**పెగడపెల్లి:** సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని సామాజిక న్యాయమే ద్యేయంగా రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్ల అమలు కోసం కట్టుబడి ఉందని తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 56% ఉన్న బీసీలకు రెండు మంత్రి పదవులు ఇచ్చి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ఇంకో ఆరు మంత్రి పదవులు ఇవ్వాలని సగానికి ఉన్న బీసీలను ముఖ్యమంత్రి చేయాలని డిమాండ్ చేశారు. చట్ట సభల్లో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ ఉన్నప్పుడు 65 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదని సామాజిక న్యాయం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. స్వాతంత్రం పేరుతో దేశాన్ని మూడు ముక్కలు చేసి సామాజిక న్యాయం పేరుతో కేవలం ముస్లిం వర్గానికి మేలు చేసే విధంగా పరిపాలన కొనసాగించి దేశాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని అని అన్నారు. ఒకే దేశంలో ఉండే ప్రజలకు ఒకే చట్టం ఒకే జెండా ఉండాలి కానీ భారతదేశంలో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ విధించి రెండు చట్టాలు రెండు జెండాలు చేసిందని ముస్లింల ఆస్తులకు వక్ఫ్ బోర్డు ఉన్నప్పుడు హిందూ దేవాలయాల ఆస్తులకు హిందూ బోర్డులు ఎందుకు లేవని హిందూ ఆలయాల ఆస్తుల మీద ప్రభుత్వ యాజమాయిషి చెలాయించడానికి



దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నప్పుడు దీని పరిధిలోకి మసీదులను చర్చిలను ఎందుకు తీసుకురాలేదని అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో 1975లో ఎమర్జెన్సీ విధించి 83 లక్షల హిందువులకు మాత్రమే బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి మిగతా మతాల వారికి ఎందుకు చేయించలేదని ఒక వర్గం మెప్పుకోసం మైనార్టీ కమిషన్ ఏర్పడింది తప్ప ఈ దేశంలో మైనార్టీలుగా ఉన్న బౌద్ధులు సిక్కులు జైనులు పారశీకులను ఎందుకు మైనార్టీలుగా గుర్తించి స్థానం కల్పించలేదో సమాధానం చెప్పాలని సామాజిక న్యాయం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య కార్యదర్శి కడారి జనార్ధన్ దళిత మోర్చా మండల అధ్యక్షుడు తడగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో 19వ వార్షిక రాజీవ్ గాంధీ స్మారక క్రీడా సమ్మేళనం





**క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ తరపున రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో, ఐడీపీఎల్ వద్ద 19వ వార్షిక రాజీవ్ గాంధీ స్మారక క్రీడా సమ్మేళనం బహుమతి పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూన రాఘవేంద్ర గౌడ్, మాజీ ఆంధ్రప్రదేశ్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో ఎన్ఎస్ కేకే కళాశాల మొదటి బహుమతిని, విద్యా కళాశాల రెండవ బహుమతిని, ఎస్ ఆర్ జూనియర్ కళాశాల మూడవ బహుమతిని గెలుచుకున్నాయి. విజేతలకు రూ.5,000 నగదు బహుమతులు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తిని పెంపొందించేందుకు, శారీరక, మానసిక దృఢత్వాన్ని అభివృద్ధి చేసేందుకు, ప్రతి సంవత్సరం ఇలాంటి క్రీడా సమ్మేళనాలను నిర్వహిస్తున్నందుకు గొల్ల జాన్ ని ప్రముఖులు అభినందించారు. అనేక మంది ఉత్సాహభరితమైన విద్యార్థులు ఈ వేడుకలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ బిల్లా, యువజన కాంగ్రెస్ నాయకుడు శివ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సాయి కిరణ్, హరీష్, సాధ్విక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం

**అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**




**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి, మిస్సైల్ మ్యాన్ గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి డాక్టర్ ఆవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం అని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హొటల్ చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం అని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, బి.వెంకటేష్, కరీమ్, నజీర్, షౌకత్ అలీ మున్నా, పెద్ద ఖాజా, చిన్న ఖాజా, గౌస్, యాజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి**

**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** పిఏసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జన్మదిన వేడుకలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య అట్టహాసంగా జరిగాయి. వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనంపల్లి పురం రెడ్డి మాట్లాడుతూ ప్రజల మనిషి బడుగు, బలహీన వర్గాల నాయకుడు, పేద ప్రజలు ఆశాజ్యోతి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొని కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారత వైజ్ఞానిక రంగంలో ఎన్నో కీలకమైన మార్పులు తెచ్చింది ఏపీజే అబ్దుల్ కలాం

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** భారతదేశ వైజ్ఞానిక రంగంలో ఎన్నో కీలకమైన మార్పులు తెచ్చి దేశం గర్వించదగ్గ వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం కాలనీ డివిజన్ పరిధిలో గల ఎల్లమ్మబండ గుడ్ విల్ చౌరస్తా సమీపంలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వైజ్ఞానిక బలమిచ్చిన మిస్సైల్ మ్యాన్', శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ స్వామి, ఎస్.కే ఖాజా, జనార్దన్, కరీం, సురభి రమేష్ రావు, గౌస్, నాగేశ్వర్ రావు, ఇంతియాజ్, నర్సింహ, జెసిబి గౌస్, వీరేష్, ఫైరోస్, సురేష్, లతీఫ్, భాస్కర్, అక్బర్, వెంకటేష్, లక్ష్మి, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.





# బిసి లకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం షాబాద్ బీసీ సంఘం నాయకులు

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** బిసి లకు 42% బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో 4వ రోజు రిలే నిరాహారదీక్ష నిర్వహిస్తున్నారు. ఈ యొక్క దీక్ష కార్యక్రమంలో బీసీ సంఘాలకు చెందిన నాయకులు కుమ్మరి శాలివాహన సంఘం మండల అధ్యక్షులు రాజేందర్,దర్శన్ శ్రీనివాస్ రమేష్ శివరాములు దీక్షను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 65 శాతం ఉన్న బీసీలు 42 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థలలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కల్పిస్తే కొందరు ఓర్వలేని అగ్రకులాల వారు కోర్టును ఆశ్రయించి బీసీలకు అన్యాయం చేయాలని చూస్తున్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలు అయ్యే వరకు షాబాద్ బీసీ సంఘం నాయకులు రిలే నిరాహార దీక్ష చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. వెంటనే అన్ని పార్టీలు కలిసి బీసీలకు మద్దతుగా పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించాలని మాకు అందించే స్థానిక సంస్థల్లో



నలభై రెండు శాతం కేటాయించే వరకు బీసీము పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో రాపోలు నర్సింలు, జడల రాజేందర్, చెందీప జంగయ్య,ఒగ్గు రాజు, తొమ్మిది రవిందర్ మరియు బీసీ సంఘాలు మద్దతు తెలపడం జరిగింది.

# చాకచక్యంగా దొంగలను పట్టుకున్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది

**మందమర్రి టౌన్ అక్టోబర్ 15 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణంలోని సింగరేణి ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ సంస్థవారు సింగరేణి బొగ్గు గనులో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను చాకచక్యంగా నిఘా నిర్వహించి మంగళవారం పట్టుకున్న సందర్భంగా సెక్యూరిటీ సిబ్బందికి జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఓ ఎన్ రవి మాట్లాడుతూ మంగళవారం రాత్రి సుమారు 9:30 నిమిషాల ప్రాంతంలో కేకే ఓ సి బేస్ వర్క్ షాప్ స్టోర్ వద్ద సెకండ్ షిఫ్ట్ లో డ్యూటీలో ఉన్న సెక్యూరిటీ సిబ్బంది దొంగలు వచ్చారని ఎం టి ఎఫ్ వారికి సమాచారం ఇవ్వటంతో వారు అక్కడ ఉన్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అందరూ కలిసి రౌండప్ చేసి పట్టుకున్నారు.వారిని ఉదయం మందమర్రి పోలీస్ స్టేషన్ కు ఎస్సైతో మాట్లాడి అప్పజెప్పడం జరిగిందని తెలిపారు.

ఏఎస్ఓ ఇచ్చిన ఆదేశాల మేరకు జూనియర్ ఇన్స్పెక్టర్ బతారి చంద్రమౌళి,ఇంటలిజెన్స్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వింగ్ ఆపరేషన్ నిర్వహించి ప్రవేట్ సెక్యూరిటీ వారు అందరూ ఒక పథకం ప్రకారం దొంగలను పట్టుకొని దొంగతనం జరగకుండా సమస్త వస్తువులను కాపాడారని తెలియజేశారు. ఈఆపరేషన్ లో






మర్రి శ్రీనివాస్ పురుషోత్తం సదానందం,గుండం రమణ చిరుత రఘు తదితరులు పాల్గొన్నారు.

# పద్మనగర్‌లో ఎస్పీఆర్ హెూమ్స్ నూతన కార్యాలయం ప్రారంభం

**10 ఏళ్ల విజయ ప్రస్థానంలో మరో మైలురాయి సంస్థ చైర్మన్ సరిత**

**ప్రారంభించిన కార్పొరేటర్లు, వ్యాపారవేత్తలు**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** నగరంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగ సంస్థ ఎస్పీఆర్ హెూమ్స్ తన నూతన కార్యాలయాన్ని పద్మనగర్ ఫేజ్-2లో ఘనంగా ప్రారంభించారు. ఈ సంస్థ నిర్మాణ రంగంలో 10 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం సంస్థకు ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. గత దశాబ్దం కాలంగా గృహ నిర్మాణ రంగంలో అనేక విజయవంతమైన ప్రాజెక్టులను పూర్తి చేసిన ఎస్పీఆర్ హెూమ్స్, వినియోగదారుల విశ్వాసాన్ని పొందడమే కాకుండా నాణ్యత, సమయపాలన, నూతన ఆవిష్కరణలకు ప్రతీకగా ఎదిగింది. ఈ విజయయాత్రలో భాగంగా వ్యాపార విస్తరణ దిశగా కొత్త కార్యాలయం ప్రారంభించడం సంస్థ అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటును తెలియజేస్తోంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 129వ డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, 130వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, 126వ డివిజన్ కార్పొరేటర్ కె. జగన్ హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం దీపప్రజ్వలన చేసి

పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ ఎస్.పీ.ఆర్ హెూమ్స్ ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడుతూ, గృహ కలలను నెరవేర్చడంలో విశ్వసనీయ సంస్థగా నిలిచిందని, నాణ్యమైన నిర్మాణం, సమయపాలన సంస్థకు ప్రత్యేక గుర్తింపు తెచ్చాయని అన్నారు. ఇలాంటి సంస్థలు నగర ఆర్థికాభివృద్ధికి బలం కల్పిస్తాయి" అని అన్నారు.

సంస్థ చైర్మన్ శ్రీమతి సరిత మాట్లాడుతూ గత 15 ఏళ్లలో మా ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకంగా సాగింది. ప్రతి ప్రాజెక్టులో కస్టమర్ సంతృప్తి మా ప్రధాన ధ్యేయమని, ఈ కొత్త కార్యాలయం ద్వారా మేము మరింత సమర్థవంతంగా, వేగంగా కస్టమర్లకు సేవలందించగలుగుతాము. కొత్త ప్రాజెక్టులతో త్వరలో ముందుకు రానున్నాం" అని తెలిపారు. అనంతరం అతిథులకు శాలువాలతో సత్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం సంజీవ్, ఈ. శ్రీనివాస్, ఎం. రమణ, బ్రిజేష్ కుమార్ మిశ్రా, విజయ్ రామ్ రెడ్డి, గడ్డం అరవింద్, మహి పటేల్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రస్తుత పరిస్థితుల్లో శారీరక ధ్రుడత్వాన్ని పెంచుకోవాలి

**సిఐ సుబ్బారావు, యూవ భారత్ సభ్యులు కుమార్ యాదవ్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేర యువభారత్ సభ్యులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ సుబ్బారావు హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ యువత క్రీడలతో శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలని అన్నారు. యువతను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న మేరా యువభారత్ సభ్యులను అభినందిస్తున్నాం అన్నారు. అలాగే కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా బంగారు భవిష్యత్తును నిర్మించుకొనుటకు క్రీడా మైదానాలలో, గ్రంథాలయాలలో, విద్యాలయాలలో ఎక్కువ సమయం గడపాలి అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చందన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో అమ్మాయిలు కూడా క్రీడలపై మక్కువ పెంచుకొని క్రీడారంగంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, యువజన సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురం గ్రామాన్ని సందర్శించిన అధికారులు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్షపు నీరు ఇండ్లలోకి రావడంతో ప్రజలు ఇబ్బంది పడడంతో మండల సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ గౌడ్ తహసిల్దార్ దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డి బుధవారం గ్రామాన్ని సందర్శించి జెసిబితో కాల్వ తీయించి నీటిని బయటకు పంపించడం జరిగింది.శాశ్వత పరిష్కారం కోసం ఇటీవల మెయిన్ రోడ్డు వలిగొండ నుండి తొర్రూరు వరకు వేసిన రోడ్డు ఎత్తు ఉండడం వలన దానికి నేషనల్ హైవే అథారిటీ వారితో సంప్రదించి శాశ్వత పరిష్కారం చేయాలని వారితో అధికారులు ఫోన్లో మాట్లాడి శాశ్వత చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానోపాధ్యాయురాలు రజిత కు ఘనంగా వీడ్కోలు పలికిన గ్రామస్తులు

- ఈ గ్రామం తో ఏడు సంవత్సరాల అనుబంధం మరువలేనిది..!
- మళ్ళీ అవకాశం ఉంటే ఇదే గ్రామానికి రావాలని ఉంది,,!
- ప్రధానోపాధ్యాయురాలు పి రజిత...



**క్రైమ్ మిర్రర్: కొందుర్గు:-**ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు విద్యాబోధన చేసి ప్రమోషన్లు,బదిలీలపై వేరు వేరు పాఠశాలలకు వెళ్లడం సర్వసాధారణం, కానీ మహాదేవ్ పూర్ గ్రామంలో గత ఏడు సవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తూ విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను గురుకుల పాఠశాలలో సీటు సంపాదించేవరకు ప్రోత్సాహిస్తూ గ్రామస్తుల మన్నన పొందారు ప్రధానోపాధ్యాయురాలు పి రజిత,వీరు ఉపాధ్యాయ వృత్తి తో పాటు పాఠశాలా అభివృద్ధి కోసం రోటరీ క్లబ్ హైదరాబాద్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా బెంచీలు టేబుల్స్, వాష్ బేసిన, నోట్ బుక్స్ యూనిఫామ్స్ పాఠశాల తీసుకొచ్చారు.తమ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చి దిద్దటానికి తనవంతుగా ప్రయత్నం చేసారు, ఎలికట్ట ప్రాథమికోన్నత పాఠ శాల కు పదోన్నతి పై వెళ్లిన రజిత మాట్లాడుతూ తాను ఏడు సవత్సరాలు గా మహాదేవ్ పూర్ పాఠశాల విద్యార్థులతో గ్రామస్తులతో గడిపిన సమయాన్ని నెమరు వేస్తు మళ్ళీ అవకాశం ఉంటే మళ్ళీ ఇదే గ్రామానికి రావాలని ఉంది అని కన్నీరు పెడుతూ తన ఉపన్యాసాని కొనసాగిస్తుండగా పలువురు గ్రామస్తుల కంట తడి పెట్టారు,తదనంతరం గ్రామస్తులు వారిని పూలమాల శాలువా తో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు,పాఠ శాల కు పెయింట్ వేయించిన దాత రవీందర్ రెడ్డి ని గ్రామస్తులు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్లు గుర్ల రామ చెంద్రయ్య, రాజారమేశ్వర్ రెడ్డి. స్కూల్ చైర్మన్ రేనమ్మ, ఉపాధ్యాయులు లగీత, మాదవి,గ్రామస్తులు రేష్మ రవీందర్ రెడ్డి, పులిందర్ రెడ్డి, రాములు,గణేష్ రవి మండల పలు గ్రామల ఉపాధ్యయులు విద్యార్థులు తల్లీ దండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు,

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మునుగోడు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- చెర్లగూడెం ప్రాజెక్ట్ పూర్తి చేయించండి
- కాలుష్య కంపెనీల దుర్వాసన నుండి ప్రజల ప్రాణాలను కాపాడండి
- బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ బిక్షం



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 15(క్రైమ్ మిర్రర్):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బి. ఆర్.ఎస్ నాయకులు తెలంగాణ భిక్షం అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి మునుగోడు వెనకబడిపోయింది గత ప్రభుత్వం లో ఎమ్మెల్యే గా ఉండి బి.ఆర్.ఎస్ పై నిధులు ఇవ్వలేదని ఎన్నో విమర్శలు చేశారు. అలాంటి మునుగోడుకు మళ్ళీ ఎమ్మెల్యే గా గెలిచి ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా అభివృద్ధికి నోచుకోలేకపోతుందని మండిపడ్డారు. చర్లగూడెం రిజర్వాయర్ ప్రాజెక్టు పూర్తిచేసి, చౌటుప్పల్ పరిశ్రమలను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఆ పరిశ్రమల వల్ల రైతులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మునుగోడు ప్రజలను తాగుబోతులుగా చేయడం ఏంటని ప్రశ్నించారు. మద్యం విషయంలో ఇచ్చిన వాగ్దానం రాష్ట్రమంతా అమలు చేస్తే మా తరఫున కూడా మేము అంగీకరిస్తామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో లారీ బిక్షం,జక్కిడి యాదిరెడ్డి, ఉప్పల శ్రీనివాస్,చిలువేరు వెంకులు,చిలివేరు యాదయ్య, ఎర్రోళ్ల లింగస్వామి,బాకారం నాగరాజు, దూసరి శ్రీశైలం, చిలువేరు శ్రీశైలం, సుర్వి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిస్ట్ పోలోజు శ్రీనివాస చారీ కుటుంబాన్ని పరామర్శించిన : యాదాద్రి జిల్లా ఆర్టిస్ట్ మిత్ర బృందం



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 15(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ ఆర్టిస్ట్ పోలోజు శ్రీనివాస చారి కుమారుడు (హర్షవర్ధన్) ఇటీవలే మృతి చెందారు. ఈ విషాద ఘటనపై నేడు పలువురు తోటి ఆర్టిస్టులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. చౌటుప్పల్ పట్టణంలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబానికి సానుభూతి తెలిపారు. హర్షవర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిస్ట్ అసోసియేషన్ కమిటీ కార్యవర్గం అన్ని మండలాల ఆర్టిస్టులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

- పశు వైద్యాధికారి డా.బాలకృష్ణ



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 15(క్రైమ్ మిర్రర్):** 15అక్టోబర్ నుండి నవంబర్14 వరకు సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని గ్రామాలలో ఆవులు, గేదెల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయనున్నట్లు పశు వైద్యాధికారి డా.బాలకృష్ణ తెలిపారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోవడం తదితర సమస్యలు జరుగుతాయని, అదేవిధంగా చిగుళ్ళు, నాలుక, కాలిగిట్టల మధ్యలో పుళ్ళు ఎర్పడి ఆహారం సరిగ్గా తీసుకొకక పోవడంతో నీరసం ఏర్పడి చనిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమం చేస్తాం

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** బీసీ రిజర్వేషన్ లను కేంద్రప్రభుత్వం 9 వ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ , బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యములో మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు.. నల్లగొండ జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.. రిజర్వేషన్లకు అడ్డుపడితే తెలంగాణ ఉద్యమం తరహాలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.. బోలుగూరి నరసింహ, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, గోస్కొండ లింగయ్య,తిరుపాటి వెంకన్న,ఉప్పునూతల రమేష్, ఈదులకంటి కైలాస్,తిరందాసు శ్రీను,మందుల పాండు,మాదగోని సత్తమ్మ, ఎండి జానీ,రెవెల్లి అంజయ్య,కట్కూరి లింగస్వామి,సిపిఐ జిల్లా మండల నాయకులు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన పిఎసిఎస్ చైర్మన్ తహసీల్దార్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన తహసీల్దార్ దశరథ తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తామని తెలిపారు. ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తామని అన్నారు. పి ఎ సి ఎస్ చైర్మన్ సుర్కంటి వెంకటరెడ్డిమాట్లాడుతూ త్వరగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేపట్టి నష్టపోయిన రైతులకి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అన్నారు, వెంటనే మార్కెట్లోకి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలుచేపడుతామని అన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది,పిఎసిఎస్ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం

ఐ ఏ పి అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** చిన్న పిల్లల్లో గుండె సంబంధిత సమస్యలు రోజురోజుకి పెరుగుతున్నాయి . అందుకని ఏఐజి హాస్పిటల్స్ బంజారా హిల్స్ హైదరాబాద్ వారి సహకారంతో ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ (%ఊూ%) ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు . జననానికి సంబంధిత హృదయ సమస్యలు , హృదయ స్పందనలో తేడాలు , హృదయంలో రంధ్రాలు శ్వాస సమస్యలు , శ్వాసనాళ ఇన్ఫెక్షన్లు ఉన్న పిల్లలు ఏడుస్తున్నప్పుడు చర్మం నీలిరంగు అవడం వంటివి పై ఉచిత 2%ఇ% ఏకో కో స్క్రీనింగ్ చేయించుకోవడానికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు . పుట్టినప్పుడు తీవ్రమైన గుండె సమస్యలు ఉన్న శిశువులకు వెంటనే శస్త్రచికిత్స చేయించుకోవడం అలాగే గతంలో శస్త్రచికిత్స జరిగిన పిల్లలకు అవసరమైన సలహా సూచనలు అందించారు . ప్రతి బిడ్డకీ ఆరోగ్యకరమైన హృదయ స్పందన అవసరం ఎంతైనా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి %ఒ% సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ చిన్నస్వామి రెడ్డి కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ డాక్టర్ దసన్న లింగ స్వామి , ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ అధ్యక్షులు డాక్టర్ కె. ప్రదీప్ కుమార్ , సెక్రెటరీ డాక్టర్ ఎ. భారత కుమార్ , ట్రెజరర్ డాక్టర్ సాయి భార్గవ లు పాల్గొన్నారు .

# జలుబు.. గొంతునొప్పి..

మలేరియా నియంత్రణకు వైద్యారోగ్యశాఖ ముందుచూపుతో శిబిరాలు ఏర్పాటు చేసినా సీజన్లో మాత్రం మలేరియా కేసుల నమోదు తగ్గడం లేదు. గ్రామాల్లో పారిశుధ్య లోపం, మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడంలో పంచాయతీ, మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందడంతో ప్రతియేడు జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఈ ఏడాది 54 మలేరియా, 84 డెంగ్యూ కేసులు నమోదు కాగా.. ప్రైవేటులో ఉన్న కేసులు ఇంకా లెక్కలోకి రాలేదు. వైద్యశాఖ అధికారులు కేవలం వలస గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపడుతూ మిగతా గ్రామాలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వానకాలం వచ్చిందంటే చాలు వసతి గృహాలు, గిరిజన గ్రామాల్లో జ్వర బాధితుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నది. ప్రతి ఏటా మలేరియా, డెంగ్యూ జ్వరాలు జనాల్ని పట్టిపీడిస్తున్నాయి. కానీ, హైరిస్క్ ప్రాంతాల్లో మాత్రమే వైద్యశాఖ ర్యాపిడ్ సర్వేలు చేసి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నది. ఇప్పటికే జిల్లాలో 160 హైరిస్క్ గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల్లో జ్వరాలు ఉన్నవారి వద్ద రక్త నమూనాలను సేకరించారు. గ్రామాలు, వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ చేస్తున్నారు. విద్యార్థులు, గొత్తికోయలు వేరే ప్రాంతాలకు రాకపోకలు సాగించడం వల్ల వైరల్ ఫీవర్లు ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెంది జనాన్ని పీడిస్తున్నాయి.

ఆసుపత్రులు ఉన్నా మందుల సమస్య తీవ్రంగా వెంటాడుతున్నది. ప్రతి ఏటా ఈ సమస్య ఉందని అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం వల్ల పేదలు సైతం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లక తప్పడం లేదు. రక్త పరీక్షల కేంద్రాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చినా పరీక్షా ఫలితం వెంటనే రాకపోవడంతో జనం ప్రైవేటు ల్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. బీపీ, షుగర్, పారాసిటమల్, గ్యాస్ బిళ్లలు తప్ప ఇతర మందులు పీహెచ్‌సీల్లో లేకపోవడంతో రోగులు పీహెచ్‌లకు వెళ్లాలంటే వెనుకడుగు వేస్తున్నారు. దీంతో గ్రామాల్లో ఆర్‌ఎంపీలే హవా కొనసాగిస్తున్నారు. రక్తపరీక్షల పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులు రోగులను దోపిడీ చేస్తున్నాయి.



# తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ కు ఘన సన్మానం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం ను వై ఆర్ ఎం కళాశాల కరస్పాండెంట్ రాజేందర్, ప్రిన్సిపాల్ సదానందం గౌడు గురువారం కల్వకుర్తి పట్టణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం మాట్లాడుతూ.. ఉన్నత విద్యా రంగంలో సమూలంగా మార్పుకోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోందని అన్నారు. విద్యార్థులు చదువు, సామాజిక విలువలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని సూచించారు. సినిమాలు, సీరియల్స్, మాదక ద్రవ్యాల ప్రభావంతో విద్యార్థుల ప్రవర్తనలో విపరీత ధోరణులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాలు అధ్యాపకులు, విద్యార్థులతో మంచి మార్పు కోసం సెమినార్స్ నిర్వహించాలన్నారు. హాజీపాషా, రామకృష్ణ, నగేష్, ఇంజమూరి భాస్కర్ తదితరులు ఉన్నారు.



# కల్వకుర్తి గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాల వద్ద ఏబీవీపీ ఆందోళన

పురుగుల అన్నం పెడుతున్నారంటూ ధర్నా

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రభుత్వాలు మారుతున్న విద్యార్థుల బ్రతుకులు మాత్రం మారడం లేదని హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వాలు సరైన భోజనం కూడా పెట్టలేకపోతున్నాయని ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ గౌడ్ ఆరోపించారు. పట్టణంలోని గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనంలో నిత్యం పురుగులు వస్తున్నాయని విద్యార్థుల ఫిర్యాదుతో బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. గత కొన్ని రోజులుగా సరైన భోజనం లేక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని విద్యార్థుల ఆకలి తీర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ధ్వజమెత్తారు. ఆ సినిమా పాఠశాలలలో వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఈ సందర్భంగా వాళ్లు డిమాండ్ చేశారు ఎలాంటి సమస్యలు మళ్లీ పునరావృతమైతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వంశీ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ యాదవ్, నగర సంయుక్త కార్యదర్శి హరికృష్ణ , అరవిందో, శివరాం సిద్ధార్థ, తేజ, వీర, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి భరోసగా చలమల్ల కృష్ణారెడ్డి

తక్షణ సహాయం 20 వేల రూ అందజేత



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ఉమ్మడి నల్లగొండ జిల్లా నారాయణపురం మండల పరిధిలోని చిమిర్యాలకు చెందిన బోడిగే రవి ఇటీవల మృతి చెందారు..ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు,ఒక కుమారుడు గలడు.విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి,20 వేల రూపాయలు తక్షణ సహాయం అందజేశారు..పిల్లల భవిష్యత్ కు 1 లక్ష రూపాయలు అందజేస్తా అని కుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు.

